96)లలిత

ప॥ అయ్యో నేనేకా అన్నిటికంటె దీలు। గయ్యాళినై వ్రిథా గర్వింతుగాని॥

చ॥ తడిపివుదికినట్టిధౌతవస్త్రములు నా-। యొడలు మోచినమీద యోగ్యము గావు।
వుడివోక వనములో వొప్పైనవిరులు నే-। ముడిచివేసినంతనే ముట్టరాదాయను॥

చ॥ వెక్కసపురచనలవేవేలురుచులు నా-। వొకనాలు కంటితేనే యోగ్యముగావు।
పక్కనదేవార్లపుబరిమళ గంధములు నా-। ముక్కుసోకినంతలోనే ముట్టరాదాయను॥

చ॥ గగనానుండి వచ్చేగంగాజలములైన। వొగి నాగోరంటితేనె యోగ్యము గావు।
నగుశ్రీవేంకటపతి నన్నే రక్షించినదాక। మొగడై యెరుకతుది ముట్టరాదాయను॥